ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 10.08.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. హర్ ఘర్ తీరంగా కార్యక్రమంలో పాల్గొని, వికసిత్ భారత్ సాధనకు తమ సంకల్పాన్ని ప్రకటించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పౌరులకు పిలుపునిచ్చారు.

2. పునర్వినియోగ ఇంధనం ఉత్పత్తి లక్ష్యాన్ని గడువు కంటే ముందే మన దేశం గత నెల 31 నాటికి 300 గిగావాట్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని చేరుకుంది.

3. కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి (ఎన్‌టిఏ) సంబంధించిన అంశాలపై విద్యాశాఖ కార్యదర్శి ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు.

4. జార్ఖండ్ లో నిరసన చేస్తున్న విద్యార్థుల డిమాండ్ లను ఆమోదించానని రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటనను విద్యార్థులు ఖండించారు.

---------------------------

**PM - HAR GHAR TIRANGA**

ప్రతి ఒక్కరు 'హర్ ఘర్ తిరంగ' ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొని, వికసిత భారత్ నిర్మాణానికి తోడ్పాటునందించే దిశగా తమ సామూహిక సంకల్పాన్ని పునరుద్ధరించుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్టులో, మన మువర్ణాల పతాకం మన గర్వకారణమని, దేశం కోసం ఎల్లప్పుడూ ఉత్తమమైనది అందించడానికి నిరంతర స్ఫూర్తినిస్తుందని శ్రీ మోదీ పేర్కొన్నారు. ఈ ఏడాది

వందేమాతరం 150వ వార్షికోత్సవం జరుపుకుంటున్నందున, ఈ ఏడాది చేపడుతున్న ప్రయత్నాలను వందేమాతరానికి అంకితం చేయడం తనకు ఎంతో సంతోషాన్నిస్తోందని ప్రధాన మంత్రి తెలిపారు. తిరంగ యాత్రలు, తిరంగ ర్యాలీలు, తిరంగ కన్సర్ట్‌లు వందేమాతరం సామూహిక గానం ద్వారా ఈ ఏడాది 'హర్ ఘర్ తిరంగ' ప్రచారం దేశవ్యాప్తంగా వీధుల్లోకి, ఇళ్లలోకి దేశభక్తి భావాలను తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తుందని సాంస్కృతిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా పౌరులు జాతీయ గీతాన్ని జరుపుకోవడానికి వందేమాతరం 150వ వార్షికోత్సవం ఒక అవకాశాన్ని కల్పిస్తుందని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ఏడాది వేడుకలలో కీలకమైన విశేషం 'సూర్యపథ్ తిరంగ', ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయులను త్రివర్ణ పతాక వేడుకలో ఏకం చేసే లక్ష్యంతో చేపట్టిన మొట్టమొదటి వినూత్న కార్యక్రమం అని మంత్రిత్వ శాఖ పేర్కొంది. పౌరులు తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగరేసి, 'హర్ ఘర్ తిరంగ' వెబ్‌సైట్‌లో తమ సెల్ఫీలను అప్‌లోడ్ చేయాలని మంత్రిత్వ శాఖ విజ్ఞప్తి చేసింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలతో ముడిపడి ఉన్న 'హర్ ఘర్ తిరంగ' ప్రచారం దేశవ్యాప్తంగా ప్రజల భాగస్వామ్యంతో కూడిన కార్యక్రమంగా రూపుదిద్దుకుంది, ఇది పౌరులను జాతీయ జెండాను ప్రదర్శించడానికి దేశంతో తమకున్న అనుబంధాన్ని వ్యక్తపరచడానికి ప్రోత్సహిస్తోంది.

**NSD**

-------------------------

**PM - MEDALISTS**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిన్న న్యూఢిల్లీలోని తన నివాసంలో కామన్వెల్త్ గేమ్స్ 2026 పతక విజేతలను కలుసుకున్నారు. ఈ సమావేశంలో, పతకం గెలుచుకున్న క్రీడాకారులు తమ అనుభవాలను ప్రధాన గారితో పంచుకున్నారు. సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్టులో, వారి అసాధారణ ప్రదర్శనలతో ప్రతి ఒక్కరూ దేశం గర్వపడేలా చేశారని, వారి విజయం ఎంతో మంది యువకులకు స్ఫూర్తినిస్తుందని మోదీ అన్నారు. ఆడేవారే ఎదుగుతారని పేర్కొంటూ మోదీ ఒక వీడియో సందేశాన్ని పంచుకున్నారు, ఎల్లప్పుడూ భారత్‌ను ఉత్సాహపరచాలని దేశ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## S/B – PM MODI

ఈ కార్యక్రమంలో యువజన వ్యవహారాలు  క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ, యువజన వ్యవహారాలు  క్రీడా శాఖ రాష్ట్ర మంత్రి రక్ష నిఖిలి ఖడ్సే తదితరులు పాల్గొన్నారు. స్కాట్లాండ్‌లోని గ్లాస్గోలో జూలై 23 నుండి ఈ నెల 2వ తేదీ వరకు జరిగిన ఈ క్రీడలలో భారత్ పతక పట్టికలో 4వ స్థానంలో నిలిచింది. వివిధ క్రీడలలో భారతీయ అథ్లెట్లు 13 స్వర్ణాలు, 17 రజతాలు  తొమ్మిది కాంస్యాలతో కలిపి మొత్తం 39 పతకాలను గెలుచుకున్నారు.

**NSD**

**-------------------------**

## RENEWABLE-CAPACITY

భారతదేశం సంప్రదాయేతర విద్యుత్ ఉత్పాదక సామర్థ్యంలో 300 గిగావాట్లను (జిడబ్ల్యు) దాటింది. గత నెల 31వ తేదీన సాధించిన ఈ మైలురాయి, 2030 నాటికి నిర్దేశించుకున్న 500 గిగావాట్ల సామర్థ్య లక్ష్యంలో 60 శాతానికి పైగా ప్రాతినిధ్యం వహిస్తోంది. దేశం యొక్క మొత్తం స్థాపిత విద్యుత్ ఉత్పాదక సామర్థ్యంలో శిలాజ ఇంధనేతర ఆధారిత విద్యుత్ సామర్థ్యం వాటా 54 శాతానికి పైగా చేరుకుందని నూతన  పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. వివిధ రంగాల నుండి లభించిన బలమైన సహకారంతోనే పరిశుద్ధ ఇంధన ఉత్పాదకతలో వృద్ధి సాధ్యమైందని మంత్రిత్వ శాఖ పేర్కొంది. 2014లో కేవలం 2.8 గిగావాట్లుగా ఉన్న సోలార్ ఇంధన స్థాపిత సామర్థ్యం ప్రస్తుతం సుమారు 165 గిగావాట్లకు చేరుకోవడంతో సోలార్ శక్తి కీలక వృద్ధి చోదకంగా నిలిచింది. 2025-26లో దేశంలో రికార్డు స్థాయిలో 55.29 గిగావాట్ల శిలాజ ఇంధనేతర ఆధారిత విద్యుత్ ఉత్పాదక సామర్థ్యం జోడించబడిందని మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

**NSD**

**-------------------------**

## JOSHI- NTA MEETING

కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి (ఎన్‌టిఎ) సంబంధించిన అంశాలపై విద్యాశాఖ కార్యదర్శి  ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్టులో, సంస్థాగత యంత్రాంగాలను మరింత బలోపేతం

చేయడానికి, ప్రక్రియలను క్రమబద్ధీకరించడానికి విద్యార్థుల పట్ల మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించడానికి దృష్టి పెట్టాల్సిన కీలకమైన అంశాల గురించి, ముందుకెళ్లాల్సిన మార్గాల గురించి చర్చించినట్లు జోషి తెలిపారు. కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార ప్రజా పంపిణీ శాఖ మంత్రి కూడా అయిన ప్రహ్లాద్ జోషి, ప్రస్తుత చక్కెర సీజన్‌కు సంబంధించి చక్కెర నిల్వల పరిస్థితి, ఉత్పత్తి స్థాయిలు దాని అవసరాలను అంచనా వేయడానికి ఆహార ప్రజా పంపిణీ శాఖ కార్యదర్శి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో, జోషి చక్కెర లభ్యతను నిరంతరం పర్యవేక్షించడంపై, తగినంత చక్కెర నిల్వలను నిర్వహించడానికి సకాలంలో తగిన చర్యలు తీసుకోవడంపై ఈ సీజన్ అంతటా స్థిరమైన సరఫరాను నిర్ధారించడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని చెప్పారు.

**NSD**

------------------------

**INDIA-US NAVY EXERCISE**

భారత నావికాదళం - అమెరికా నావికాదళం సంయుక్త పేలుడు పదార్థాల నిర్వీర్యకరణ (ఇఒడి) విన్యాసాలు 2026 ఈరోజు నుండి ఈ నెల 14వ తేదీ వరకు కొచ్చిలోని సదరన్ నావల్ కమాండ్‌లో జరుగనున్నాయి. రెండు దేశాల నావికాదళాల ప్రత్యేక డైవింగ్ ఇఒడి బృందాల మధ్య పరస్పర సహకారాన్ని పెంపొందించడానికి, వృత్తిపరమైన సంబంధాలను బలపరచడానికి ఈ ద్వైపాక్షిక విన్యాసాలు దోహదపడతాయని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

------------------------

**JHARKHAND STUDENTS – GOVT**

జార్ఖండ్‌లో కొనసాగుతున్న విద్యార్థుల నిరసనల నడుమ, జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (జెపిఎస్‌సి)కి చెందిన ముగ్గురు ఇన్‌సర్వీస్ సభ్యులు తమ పదవులకు రాజీనామా చేశారు. జెపిఎస్‌సి సభ్యులు అజితా భట్టాచార్య, జమీల్ అహ్మద్ అనిమా హన్సదా నిన్న గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్‌కు తమ రాజీనామాలను సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వ సిఫారసు మేరకు జెపిఎస్‌సి ముగ్గురు సభ్యుల రాజీనామాలను గవర్నర్ ఆమోదించారు. రిక్రియూట్‌మెంట్ పరీక్షలలో జరిగిన అవకతవకలపై తమ డిమాండ్లకు సంబంధించి రాష్ట్ర

ప్రభుత్వం స్పందనపై అబద్ధాలు ప్రచారం చేస్తోందని జార్ఖండ్‌లోని విద్యార్థి నిరసనకారులు ఆరోపించారు. నిరసన తెలుపుతున్న విద్యార్థులు లేవనెత్తిన డిమాండ్లలో 98 శాతం ఆమోదించినట్లు ప్రభుత్వం నియమించిన ఒక ప్యానెల్ ప్రకటించిన కొన్ని గంటల తర్వాత ఈ ఆరోపణలు వచ్చాయి. రాంచీలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన విద్యార్థులు, తమ నిరసనకు మద్దతు ఇవ్వాలని రాజకీయ పార్టీలను ప్రజలను అభ్యర్థించారు. విద్యార్థులు పిలుపునిచ్చిన నేటి 'విధాన్ సభ మార్చ్' దృష్ట్యా, జార్ఖండ్ పోలీసులు అసెంబ్లీ ప్రాంగణం చుట్టూ నిషేధాజ్ఞలను విధించారు రాంచీ అంతటా విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు.

**NSD**

**------------------------**

**IRAN APPOINTS-IRGC CHIEF**

ఇరాన్ సర్వోన్నత నాయకుడు మొజ్తాబా ఖమేనీ, దేశ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ (SNSC)కి తన ప్రతినిధిగా ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్‌ కార్ప్స్ (IRGC) మాజీ చీఫ్ మొహ్సెన్ రెజాయ్‌ను నియమించారు. ఈ పదవిలో ఉన్న మహమ్మద్ బాకిర్ జోల్ఘాదర్ స్థానంలో ఆయన నియమితులయ్యారు. మార్చిలో అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన దాడులలో హత్యకు గురైన అలీ లారిజానీ, ఆ తర్వాత మహమ్మద్ బాకిర్ జుల్ఘద్ ఈ పదవిని నిర్వహించారు.

**NSD**

**------------------------**

**IMD WEATHER**

తూర్పు రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ పశ్చిమ మధ్యప్రదేశ్ ప్రాంతాలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండి) ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అలాగే రాబోయే రెండు రోజుల్లో ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, అస్సాం, మేఘాలయ, తూర్పు మధ్యప్రదేశ్, జమ్మూ కాశ్మీర్ లడఖ్ ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.

**NSD**

------------------------

**FISU - MUMBAI**

ముంబైలో జరిగిన ఎఫ్ఐఎస్‌యు వరల్డ్ యూనివర్సిటీ స్క్వాష్ ఛాంపియన్‌షిప్స్‌లో టీమ్ ఈవెంట్‌లో భారత్ రజత పతకం గెలుచుకుంది. ఓం సెమ్వాల్, షమీనా రియాజ్, సూరజ్ కుమార్ చంద్  నిరుపమ దుబేలతో కూడిన భారత క్వార్టెట్ ఫైనల్‌లో హాంగ్ కాంగ్ చైనాతో తలపడగా, మ్యాచ్ 2-2తో ముగిసింది.

**NSD**

------------------------

**FIBA UNDER-18 ASIA BASKETBALL**

**ఈ నెల** 13 నుండి 23 వరకు ఎఫ్ఐబిఎ అండర్-18 ఆసియా బాస్కెట్ బాల్ కప్ అహ్మదాబాద్ వేదికగా జరగనుంది. ఈ టోర్నమెంట్‌లో భారత్ తరఫున ఆటగాడిగా, కోచ్‌గా ఫిజియోథెరపిస్ట్‌గా ప్రాతినిధ్యం వహించడానికి గుజరాత్‌కు చెందిన ముగ్గురు స్థానికులు ఎంపికయ్యారు.

**NSD**

------------------------

Prime Minister Narendra Modi has urged citizens to participate enthusiastically in the Har Ghar Tiranga movement and renew their collective resolve to contribute towards building a Viksit Bharat. In a social media post, Mr Modi said, our Tricolour is our pride and a constant source of inspiration to always give our best for the nation. Prime Minister said he is glad that this year's efforts are dedicated to Vande Mataram and that too at a time when we are marking its 150th anniversary.  The Culture Ministry said the Har Ghar Tiranga campaign this year would seek to bring the spirit of patriotism to streets and homes across the country through Tiranga Yatras, Tiranga Rallies, Tiranga Concerts and mass singing of Vande Mataram. The ministry said the 150th anniversary of Vande Mataram would provide an opportunity for citizens to celebrate the national song as part of

the Independence Day festivities. A key feature of this year's celebrations will be 'Suryapath Tiranga', described by the ministry as a first-of-its-kind initiative aimed at bringing Indians across the world together in a global celebration of the Tricolour. The Ministry appealed to citizens to hoist the national flag at their homes and upload their selfies on the Har Ghar Tiranga website. The Har Ghar Tiranga campaign has emerged as a nationwide public participation initiative associated with Independence Day celebrations, encouraging citizens to display the national flag and express their connection with the country.

Prime Minister Narendra Modi met the medalists of the Commonwealth Games 2026 at his residence in New Delhi yesterday. During the interaction, the medal winners shared their experiences from the Games with the Prime Minister. In a social media post, Mr Modi said that each one of them has made the nation proud through their exceptional performances and their success will motivate many youngsters. Mr Modi shared a video message, and said that those who will play will flourish and appealed to the citizens to always cheer for Bharat. **[S/B - PM MODI CHEERS PLAYERS - 11 SECS]** Youth Affairs and Sports Minister Mansukh Mandaviya and Minister of State for Youth Affairs and Sports Raksha Nikhli Khadse were present on the occasion. India finished at the 4th spot on the medal table during the games held between 23rd July and the 2nd of this month at Glasgow in Scotland. Indian athletes won 39 medals, including 13 Gold, 17 silver and nine bronze across various sports.

**RENEWABLE-CAPACITY:** India has crossed 300 gigawatts (GW) of non-fossil fuel-based installed electricity generation capacity. The landmark achievement, made on the 31st of last month, represents more than 60 per cent of the 500 GW capacity target set for 2030. The Ministry of New and Renewable Energy, in a statement, said that the share of non-fossil fuel-based electricity capacity in the country's total installed electricity generation capacity has reached over 54 per cent. The Ministry added that the growth in clean energy generation has been driven by strong contributions across sectors. Solar energy remains the key growth engine, with around 165 GW of installed capacity at present, up from just 2.8 GW in 2014. It said, during 2025-26, a record 55.29 GW of non-fossil fuel-based electricity generation capacity was added in the country, with key contributions of 44.6 GW from solar power and 6 GW from wind power.

The Ministry highlighted that the rapid progress in renewable energy capacity is also reflected in renewable energy generation, which has increased from nearly 191 billion units in 2014-15 to over 477 billion units in 2025-26. It said, the clean energy transition is no longer just a climate commitment, it is central to shaping India's industrial competitiveness, energy independence, and economic resilience.

**JHARKHAND STUDENTS – GOVT:** Student protesters in Jharkhand have accused the state government of spreading lies over its response to their demands concerning alleged irregularities in recruitment examinations. The allegations came hours after a government-appointed panel said it had accepted 98 per cent of the demands raised by the protesting students. The protesters said the government had agreed to cancel only three of the 13 competitive examinations in question. Addressing a press conference in Ranchi, the students appealed to political parties and the public to support their ongoing protest. Jharkhand Police has imposed prohibitory orders around the assembly premises and made elaborate security arrangements across Ranchi. The measures have been taken in view of today's 'Vidhan Sabha March' called by students who have been protesting for more than two weeks against alleged irregularities in recruitment exams in the state.

**<><><>**

**IRAN APPOINTS-IRGC CHIEF:** Iran's Supreme Leader Mojtaba Khamenei has appointed former Islamic Revolutionary Guard Corps (IRGC) chief Mohsen Rezaee as his representative to the country's Supreme National Security Council (SNSC), replacing Mohammad Baqir Zolghadr. The position was formerly held by Ali Larijani, who was assassinated in US-Israeli strikes in March, and then Mohammad Baqir Zulqadr.

The India Meteorological Department (IMD) has issued an orange colour warning for heavy to very heavy rainfall over East Rajasthan, Himachal Pradesh, Uttarakhand and West Madhya Pradesh today. The weather department has also forecast heavy rainfall conditions over Delhi, Haryana, Chandigarh, Assam, Meghalaya, East Madhya Pradesh, Jammu and Kashmir and Ladakh during the next two days.

In Squash, India settled for the silver medal in the team event at the FISU World University Championships in Mumbai yesterday. The Indian quartet of Om Semwal, Shameena Riaz, Suraj Kumar Chand and Nirupama Dubey lost the final to Hong Kong China on game difference after the tie ended 2-

**FIBA UNDER-18 ASIA BASKETBALL**

Ahmedabad will host the FIBA Under-18 Asia Basketball Cup from August 13 to 23, with three Gujarat natives set to represent India as a player, coach and physiotherapist.